నేటి తరం

R.N.I. NO.APTEL 1349

సాయంకాల పత్రిక

# అంధత నివారణలో గౌతమి సేవలు ప్రశంసనీయం



రాజమండ్రి, ఆగస్ట్ 16 : అంధత్వ నివారణలో గౌతమి నేత్రాలయం చేస్తున్న కృషి ప్రశంసనీయమని ఎమ్మెల్యే శ్రీ రౌతు సూర్యప్రకాశరావు అన్నారు. గౌతమీ నేత్రాలయం అధ్వర్యంలో నిర్వహించిన శస్త్ర చికిత్స శిబిరాన్ని ఆయన బుధవారం సందర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు అంధత్వం ఒక విఘాతమని వైద్యం ద్వారా లేదా శస్త్ర చికిత్స ద్వారా అంధత్వం నివారించే అవకాశాన్ని పరిశీలించాలని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను అమలు చేస్తున్న గౌతమీ కృషికి తాము సహకరిస్తామని రౌతు అన్నారు. స్వచ్ఛంద సంస్థలు అంధత్వ నివారణకు ఇతోధిక సహాయాన్ని అందించాలని ఆయన పిలుపునిచ్చారు. ముఖ్యంగా బాలల్లో అంధత్వ నివారణకు అందరూ కృషి చేయాలని ఆయన కోరారు. రాజమండ్రి పరిసర ప్రాంతాలలో అంధత్వ నివారణకు సర్వే జరిపి ఒక ప్రణాళిక ప్రకారం స్వచ్ఛంధ సంస్థలు, వైద్య సంస్థలు శిబిరాలు నిర్వహించాలని ఆయన కోరారు. ఈయనతో పాటు మాధవి, డి.మధు, అరవ సురేష్‌కుమార్, అబ్దుల్లా షరీఫ్, శ్రీ కోటంశెట్టి సత్యనారాయణ, శ్రీ మార్గాని రామకృష్ణగౌడ్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళ్ళజోళ్ళు, చుక్కల మందులు ఉచితంగా పంపిణీ చేశారు.